సమష్టి కృషితోనే గెలుపు సాధ్యం

● ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

అగళి: సమష్టి కృషితోనే రాబోవు ఎన్నికల్లో టీడీపీని చిత్తు చేయగలమని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి అన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యలయ ఆవరణలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంపై సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ప్రజలు తెలియజేసిన సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు నాయకులు చొరవ తీసుకోవాలన్నారు. మండల కన్వీనర్‌తో పాటు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలకు వివరించాలన్నారు. నాయకులుందరూ కలిసికట్టుగా వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, జేసీఎస్ కన్వీనర్ శివన్న, సింగిల్ విండో అధ్యక్షుడు జయన్న, సర్పంచ్ రామకృష్ణప్ప, మజీ సర్పంచ్ దేవన్న, నాయకులు కామరాజు, మధు, వెంకటస్వామి, డీలర్ శ్రీనివాస్, అలుడి లక్ష్మీనరసప్ప, కందపల్లి నగేంద్ర, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేద్దాం..

అమరాపురం: రాబోవు ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్‌సీపీ జెండాను మడకశిరలో ఎగుర వేసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇద్దామని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో పార్టీ మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా నాలుగేళ్లలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. భవిష్యత్తులో జగన్ ముఖ్యమంత్రి అయితే జరగబోయే అభివృద్ధిని వివరించాలన్నారు. జేసీఎస్ మండల ఇన్‌చార్జ్, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, సింగిల్‌విండో అధ్యక్షుడు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, వార్డు సభ్యులు, సర్పంచులు సీనియర్ పార్టీ నాయకులు సమష్టిగా పని చేయాలనిక సూచించారు. ఆయా సచివాలయాలకు వెళ్లి లబ్ధిదారులకు చేకూరిన లబ్ధిని తెలియజేయాలన్నారు. సచివాలయ పరిధిలోని గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగుర వేయాలని కోరారు.



అమరాపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి



అగళిలో పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

అమరాపురానికి కృష్ణా జలాలు

మండలంలోని అమరాపురానికి ఈ నెలఖారున లేదా నవంబర్ మొదటి వారంలో శ్రీశైలం నుంచి కృష్ణా జలాలను హంద్రీనీవా కాలువ ద్వారా విడుదల చేయనున్నట్లు ఎమ్మెల్యే తిప్పేస్వామి తెలిపారు. అధికారులు రిజర్వాయర్ నుంచి చెరువులకు నీటిని విడుదల చేశారని మడకశిరకు ముందుగా వదులుతున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన మాట ప్రకారం అమరాపురం చెరువు వరకూ కృష్ణ జలాలతో చెరువులు నింపుతామన్నారు. అలాగే మడకశిరలో పరిశ్రమల ఏర్పాటుకు ముఖ్యమంత్రి పర్చువల్‌గా శంఖుస్థాపన చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో మడకశిర ఇండస్ట్రియల్ హబ్‌గా మారబోతుందన్నారు. ఈ ప్రాంతంలోని 5 మండలాల్లోని నిరుద్యోగులకు వేల సంఖ్యలో ఉపాధి దొరుకుతుందన్నారు. జీవనోపాధి పెరిగి కుటుంబాల ఆదాయం పెరుగుతుందన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు బాగా కష్టపడి పని చేసి మరోసారి వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, వలంటీర్లు, గృహసారథులు, సచివాలయం కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

టైలర్లకు సహకారం అందిస్తాం

హిందూపురం: పట్టణంలోని టైలర్స్ అసోసియేషన్ సభ్యుల సమస్యలను పరిష్కరించి, సహాయ సహకారాలు అందిస్తామని వైఎస్సార్‌సీపీ నాయకుడు వేణురెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయంలో టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జబీవుల్లా మరో 20 మంది టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో రియాజ్, శివశంకర్, జఫ్రుల్లా, హసీనా, చంద్, రహీం, నాగమణి, హసినాబేగం, ఫైరోజ్, హసరా ఉన్నిసా, ఫయాజ్, ఇనాయత్, రసూల్, అల్లాబకాష్, సలావుద్దీన్, సుదర్శన చారి, సిరాజ్, మున్నా, అల్లాబకాష్, రమేష్, శాంతాజ్, కవిత, ఫర్జనా, రిజ్వానా, మల్లికా, హసీనా, వలి తదితరులు ఉన్నారు. అనంతరం వేణురెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి టైలర్స్‌కు ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఏబ్లాక్ కన్వీనర్ సాదిక్, కౌన్సిలర్ ఆసీఫ్‌వుల్లా, మస్తాన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు వేణురెడ్డి

భూ కబ్జాపై విచారణ చేపడతాం

హిందూపురం టౌన్: హిందూపురం పట్టణంలోని సీపీఐ కాలనీ వద్ద 405-1 సర్వే నంబర్‌లోని భూమిపై పూర్తి స్థాయిలో విచారణ చేపడతామని తహసీల్దార్ స్వర్ణలత అన్నారు. శనివారం సిబ్బందితో కలసి భూమిని తహసీల్దార్ పరిశీలించారు. భూమి కబ్జా అవుతోందని సీపీఐ నాయకులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. దీనిపై పారదర్శకంగా విచారణ చేపడుతున్నామని పేర్కొన్నారు. 405-1 సర్వే నంబర్‌లో ఉన్న 0.96 సెంట్ల స్థలానికి సంబంధించిన రికార్డులను పరిశీస్తామన్నారు. ప్రభుత్వ భూమి అయితే దురాక్రమణ కాకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. పేదలకు పట్టాలు ఇచ్చి ఉంటే వారికి తగిన న్యాయం చేస్తామన్నారు. కబ్జాకు యత్నించిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.



భూమిని పరిశీలిస్తున్న తహసీల్దార్ స్వర్ణలత, సిబ్బంది

పౌష్టికాహారంతో ఆరోగ్యం

పెనుకొండ: చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని సీడీపీఓ శాంతలక్ష్మి పేర్కొన్నారు. పట్టణంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో శనివారం పెనుకొండ, రొద్దం మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్నారులకు క్రమం తప్పకుండా బరువు, ఎత్తులు తీయాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు వైద్య పరీక్షలు చేయించాలన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

రొద్దం: మండల పరిధిలోని నారనాగేపల్లి గ్రామంలో వంద ఇళ్లలో నివాసం ఉంటున్న ప్రజలు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ సమీపంలోని వ్యవసాయ బోర్ల నుంచి తాగునీరు తెచ్చుకుంటున్నారు. ఇటీవల గ్రామ సర్పంచ్ నాగార్జున, వైఎస్సార్‌సీపీ నాయకులు తాగునీటి సమస్యను ఎమ్మెల్యే శంకరనారాయణ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే.. తన సొంత నిధులు వెచ్చించి శనివారం బోరు వేయించారు. నీరు సమృద్ధిగా పడినట్లు సర్పంచ్ తెలిపారు. ఏళ్లగా నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు.

ఇరువర్గాల ఘర్షణ

పరిగి: బీచిగానిపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న వంగలపల్లిలో శనివారం ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఇదే గ్రామానికి చెందిన శంకరరెడ్డి, పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేంద్ర తెలిపారు. వివరాలు.. శంకరరెడ్డి తన పొలంలో పనులు చేసుకుంటున్న సమయంలో అదే గ్రామానికి చెందిన ఆదినారాయణరెడ్డి, యోగానందరెడ్డి, వేణుగోపాలరెడ్డి, నరసింహారెడ్డి, ఆనందరెడ్డి, నరసింహారెడ్డి, సిద్దారెడ్డి తదితరులు దాడి చేశారు. ఈ ఘటనలో శంకరరెడ్డికి తీవ్ర గాయాలతో పాటూ చేయి, కాలు విరిగిపోయాయి. వెంటనే క్షతగాత్రుడిని హిందూపురం ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యుల సూచన మేరకు బెంగళూరుకు తరలించారు. అయితే గతంలో ఇరువర్గాలకు ఓ భూతగాదా కేసుతో పాటూ ఆర్థిక లావాదేవీల్లో విభేదాలు ఉన్నాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పావగడ రైతులను ఆదుకుంటాం

పావగడ: తీవ్ర వర్షాభావంతో ఇబ్బందులు పడుతున్న పావగడ నియోజకవర్గ రైతులను ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించనని ఎమ్మెల్యే హెచ్ వి వెంకటేశ్ స్పష్టం చేశారు. శనివారం పలువురు రైతు సంఘం నాయకులు ఎమ్మెల్యే వెంకటేశ్‌ను ఆయన నివాసంలో కలిశారు. తుమకూరు జిల్లాలోని పలు తాలూకాల్లో కరువు సమీక్ష చేసిన కేంద్ర బృందం పావగడకు రాలేదని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమయాభావంతో కొన్ని తాలూకాల్లో కేంద్ర బృందం పర్యటించ లేదన్నారు. ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్‌కు దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. కరువు పీడిత తాలూకాల జాబితాలో పావగడ పేరు ఉందని వెల్లడించారు. సమీక్ష నిర్వహించిన కరువు ప్రాంతాలకు ఏ మేరకు పరిహారం అందుతుందో పావగడకు సైతం అంతే పరిహారం అందుతుందని కలెక్టర్ చెప్పినట్లు తెలిపారు. అధైర్యపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో తాలూకా రైతు సంఘం అధ్యక్షుడు జి.నరసింహారెడ్డి తదితర రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.



రైతు సంఘం నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హెచ్.వి వెంకటేశ్

సంక్షిప్త సమాచారం

ఆస్పత్రి అభివృద్ధికి కృషి చేయండి

రొళ్ల: గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు. శనివారం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ) ఆవరణలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం జగన్ వైద్యానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించి గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలందించాలన్నారు.

రేపు 'డయల్ యువర్ ఆర్టీసీ డీఎం'

మడకశిర: నియోజకవర్గంలోని ప్రయాణికుల సమస్యలపై సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ డయల్ యువర్ ఆర్టీసీ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఎం రామసుబ్బయ్య తెలిపారు. 9959229965 నంబర్‌కు ఫోన్ చేసి, సమస్యలను చెప్పుకోవచ్చన్నారు.

కళాశాలలో 'స్వచ్ఛతా హీ సేవ'

రొద్దం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కళాశాల క్రీడా మైదానంలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు, చెత్తా చెదారం తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మీ బాయి, ఎన్ఎస్ఎస్ పీఓ చాంద్‌బాషా, అధ్యాపకులు పాల్గొన్నారు.

హిందూపురం: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని బాలయేసు కళాశాల ప్రిన్సిపాల్ జియావుల్లాఖాన్ అన్నారు. శనివారం ఎన్ఎస్ఎస్ పీఓ అశ్వర్థనారాయణ, హరిష్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని చేపట్టారు. కళాశాల పరిసరాల్లోని పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించారు.

డివైడర్‌ను ఢీకొన్న లారీ

సోమందేపల్లి: మండలంలోని నల్లగొండ్రాయనపల్లి క్రాస్ వద్ద జాతీయ రహదారిపై డివైడర్‌ను లారీ ఢీ కొనడంతో డ్రైవర్ గాయాలపాలైన సంఘటన శనివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పేటకుంట సమీపం నుంచి పెనుకొండ కియా పరిశ్రమకు వెళ్తున్న కంటైనర్ లారీ జాతీయ రహదారిపై ఉన్న డివైడర్‌ను ఢీ కొనడంతో ప్రమాదం జరిగింది. లారీ డ్రైవర్ ధరం తేజ్‌కు గాయపడటంతో చికిత్స నిమిత్తం అనంతపురం ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

రైతులను ఆదుకోండి

గుడిబండ: మండలంలోని రైతులను ఆదుకోవాలని గుడిబండ సర్పంచ్ కరుణాకర్‌గౌడు కోరారు. శనివారం తహసీల్దార్ నాగభూషణంకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మండలంలో దాదాపు 20 వేల ఎకరాల్లో రైతులు వేరుశనగ సాగు చేశారన్నారు. ఈ సంవత్సరం వర్షాలు సరిగా పడకపోవడంతో వేరుశనగ పంట పూర్తిగా ఎండిపోయిందన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. రైతులకు పంటనష్ట పరిహారం అందించాలన్నారు. అలాగే రైతులకు పశుగ్రాసం సరఫరా చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నరసింహప్ప, రైతులు ఈరలక్కప్ప, సన్నహనుమప్ప, నాగరాజు, రంగధామప్ప, తిమ్మన్న, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు చౌళూరు రామకృష్ణారెడ్డి వర్ధంతి

హిందూపురం: చౌళూరు గ్రామంలో ఆదివారం 11 గంటలకు హిందూపురం మాజీ సమన్వయకర్త చౌళూరు రామకృష్ణారెడ్డి ప్రథమ వర్ధంతి నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డి, తెలిపారు.

జాతీయ నాయకుల చిత్రపటాల వితరణ

మడకశిరరూరల్: జిల్లెడుగుంట ఎంపీయూపీ పాఠశాలలో చదువుకున్న పూర్వపు విద్యార్థి ఎల్ఐసీ సీఎం క్లబ్ మెంబర్ దేవర్లప్ప శనివారం పాఠశాలకు జాతీయ నాయకుల చిత్రపటాలను అందజేశారని హెచ్ఎం భూతన్న తెలిపారు.

నేడు పురానికి శౌర్య జాగరణ యాత్ర

హిందూపురం: పట్టణానికి ఆదివారం ఉదయం 8:30 గంటలకు శౌర్య జాగరణ యాత్ర చేరుకుంటుందని వీహెచ్‌పీ శౌర్య జాగరణ యాత్ర ప్రముఖ్ తెలిపారు. శ్రీకంఠపురం నుంచి యాత్ర ప్రారంభమై 10:30 గంటలకు చిన్నమార్కెట్ సర్కిల్‌కు చేరుకుంటుందన్నారు.

జోరుగా 'జగనన్న ఆరోగ్య సురక్ష'



అగళి మండలం హెచ్.డి హళ్లిలో మహిళకు వైద్య పరీక్షలు చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి



సోమందేపల్లి మండలం జూలకుంటలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు



మడకశిర మండలం బుళ్లసముద్రంలో బీపీ చెక్ చేస్తున్న దృశ్యం



అమరాపురం మండలం మద్దనకుంటలో కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్ కృష్ణమోహన్



పెనుకొండ మండలం మావటూరు గ్రామంలో వైద్య పరీక్షలు

రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ఇంటి వద్దకే వైద్య సేవలు అందజేస్తోంది. హిందూపురం, మడకశిర, పెనుకొండ నియోజకవర్గాల్లో శనివారం 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాలు జరిగాయి. అగళి, రొళ్ల మండలాల్లో జరిగిన వైద్య శిబిరాల్లో ఎమ్మెల్యే తిప్పేస్వామి పాల్గొని వైద్య పరీక్షలు చేశారు. అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలించారు. సురక్ష శిబిరాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలోని నాలుగో సచివాలయంలో జరిగిన వైద్య శిబిరాన్ని జిల్లా పంచాయతీ అధికారి విజయ్‌కుమార్ పర్యవేక్షించారు. లేపాక్షి, రొద్దం, సోమందేపల్లి, అమరాపురం, చిలమత్తూరు, హిందూపురం, మడకశిర, పెనుకొండలో జరిగిన కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పార్టీ మండల కన్వీనర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

– సాక్షినెట్‌వర్క్:

క్లుప్తంగా

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి



హౌసింగ్ లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఏఈ ఖాజామైనుద్దీన్

రొద్దం: మండల కేంద్రంలోని వైఎస్సార్ జగనన్న లేఅవుట్‌లో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణాలను వేగవంతం చేయాలని హౌసింగ్ ఏఈ ఖాజామైనుద్దీన్ అన్నారు. శనివారం జగనన్న లేఅవుట్‌లోని ఇళ్ల నిర్మాణాలను అధికారులు పరిశీలించారు. ఏఈ మాట్లాడుతూ.. ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన లబ్ధిదారులకు ప్రభుత్వం బిల్లులు సకాలంలోనే మంజూరు చేస్తోందన్నారు. అన్ని సౌకార్యలు కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పునాదుల బిల్లులు తీసుకున్న లబ్ధిదారులు నిర్మాణాలు త్వరితగిన ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ రంగస్వామి నాయక్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సోని పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక



వెంకటేష్

లేపాక్షి: రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు మండలంలోని పులమతి పాఠశాల విద్యార్థులు వెంకటేష్, మానస ఎంపికైనట్లు హెచ్ఎం సుబ్బారావు, పీడీ రామాంజనేయులు శనివారం తెలిపారు. ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అనంతపురంలో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో వీరు ఉత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. శనివారం నుంచి 9వ తేదీ వరకూ వైఎస్సార్ కడప జిల్లా మైదుకూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వాలీబాల్ అండర్-17 జట్టుకు వీరు ప్రాతినిథ్యం వహిస్తారన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

క్రీడల్లోనూ రాణించాలి



క్రికెట్‌లో రన్నర్స్‌గా నిలిచిన జట్టుతో ఉపాధ్యాయులు

మడకశిరరూరల్: విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని హరేసముద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం సునీత సూచించారు. నీలకంఠాపురంలో శ్రీరామరెడ్డి జయంతి సందర్భంగా నిర్వహించి తాలుకా స్థాయి క్రికెట్‌లో హరేసముద్రం పాఠశాల క్రికెట్ జట్టు రన్నర్స్‌గా నిలిచింది. రూ.5 వేల నగదు, ప్రశంసాపత్రాలు, షీల్డ్ అందుకున్నారు. శనివారం పాఠశాలలో అభినందన సభ నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులు చదువుకునేందుకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పించిందన్నారు. క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.

ఉపాధ్యాయురాలికి వీడ్కోలు



ఉపాధ్యాయిని సుకన్య దంపతులను సన్మానిస్తున్న విద్యార్థులు

అమరాపురం: స్థానిక సరస్వతీ విద్యామందిరంలో ఉపాధ్యాయినిగా విధులు నిర్వర్తిస్తూ ఉద్యోగ విరమణ చేసిన సుకన్యను ఆ పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థులు శనివారం సన్మానించారు. పాఠశాల కమిటీ సభ్యులు వీరక్యాతరాయప్ప బాలాజీరావు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. 30 సంవత్సరాల క్రితం సుకన్య ఉపాధ్యాయినిగా శ్రీ సరస్వతీ విద్యామందిరంలో విధుల్లో చేరారన్నారు. అమరాపురంలో 8 సంవత్సరాలుగా సేవలందించి ఉద్యోగ విరమణ చేశారన్నారు. విద్యాభివృద్ధికి బాగా కృషి చేశారని కొనియాడారు.

క్రమశిక్షణతో చదివితే ఉజ్వల భవిత



విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

అగళి: గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని, ఉన్నతస్థాయికి చేరుకోవాలని పలువురు వక్తులు పేర్కొన్నారు. ఇనగలూరు జిల్లా ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 44 మంది విద్యార్థినులకు శనివారం రాశి పత్తి విత్తన కంపెనీ ఆధ్వర్యంలో సైకిళ్లు పంపిణీ చేశారు. అనంతరం కంపెనీ చైర్మన్ రంగస్వామి, వైస్ చైర్మన్ సన్న బచ్చకాటన్‌ను హెచ్ఎం మాధవ్, విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో కంపెనీ సభ్యులు భాస్కర, నారాయణ స్వామి, కమిటీ చైర్మన్ గిరిష్ గౌడు పాల్గొన్నారు.

సెబ్ పోలీసుల దాడులు

హిందూపురం అర్బన్: హిందూపురం సెబ్ పోలీసులు వారం రోజులుగా చేసిన దాడుల్లో 10 మందిని అరెస్ట్ చేశారు. వారి నుంచి 1,647 టెట్రా పాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు శనివారం రాత్రి సెబ్ సీఐ స్వర్ణలత తెలిపారు. మద్యం పాకెట్లు తరలించేందుకు ఉపయోగించిన 5 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. 10 మంది నిందితులపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. అలాగే సెబ్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని స్టేషన్‌లో అప్పగించామన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

అగళి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఆర్డీటీ, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ నాగమల్లేశ్వరి, తహసీల్దార్ జమనుల్లాఖాన్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ బాల్య వివాహలపై అవగాహన పెంచుకోవాలన్నారు. చిన్న వయస్సులో బాలికలకు వివాహాలు చేయకుండా చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే అనర్థాలను వివారించారు. కార్యక్రమంలో ఆర్డీటీ సభ్యులు, ఎంఈఓ-2 చంద్రశేఖర్, సూపర్‌వైజర్ లీలావతి, ప్రధానోపాధ్యాయుడు వరదరాజు, ఈఓఆర్డీ పద్మ పాల్గొన్నారు.

వృద్ధుడి ఆత్మహత్య

రొద్దం: మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మల్లయ్య (70) అనే వృద్ధుడు దొమ్మతిమర్రి సమీపాన ఆంధ్ర సరిహద్దులో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. తీవ్ర అనారోగ్యంతో జీవితంపై విరక్తి చెందిన వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ నాగరాజు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

పరామర్శ

పెనుకొండ: పెనుకొండ కోర్టులో న్యాయవాదిగా పని చేస్తున్న తిప్పేనాయక్‌ను స్థానిక న్యాయవాదులు శనివారం పరామర్శించారు. న్యాయవాది తిప్పేనాయక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ఇటీవల తీవ్రంగా గాయపరిచారు. అనంతపురంలో చికిత్స అనంతరం కరావులపల్లిలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయన్ను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజు, న్యాయవాదులు మోహన్ నాయక్, శ్రీనివాసులు, రమాపావని పరామర్శించారు.

సామూహిక సీమంతం



కార్యక్రమానికి హాజరైన గర్భిణులు

లేపాక్షి: మండలంలోని కోడిపల్లి గ్రామంలో శనివారం సర్పంచ్ మంజునాథ్ అధ్యక్షతన ఐసీడీఎస్ శాఖ అధికారులు పంచాయతీ పరిధిలోని 22 మంది గర్భిణులకు సామూహిక సీమంతం చేశారు. గ్రామ సర్పంచ్ తన సొంత ఖర్చులతో గర్భిణులకు చీర, జాకెట్, పూలు, పసుపు, కుంకుమ అందజేశారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్, సీడీపీఓ రెడ్డిరమణమ్మ, ఈఓఆర్డీ శివన్న, సూపర్‌వైజర్ జయమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ నారాయణ స్వామి, నాయకులు వేణురెడ్డి, శ్రీనివాసరెడ్డి, రమేష్‌రెడ్డి, శంకరరెడ్డి, రుద్రప్ప, పాపన్న, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సాదర కులస్తులను ఓబీసీ జాబితాలో చేర్చాలి

మడకశిర: నియోజకవర్గంలోని సాదర కులస్తులను ఓబీసీ జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ల కో-ఆర్డినేటర్ ప్రవీణ్‌కు వినతి పత్రం అందించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సాదర సంఘం నాయకులు శ్రీనివాస్, రంగారెడ్డి, రామకృష్ణారెడ్డి ,జయరాం, రవికుమార్, ప్రభాకర్, గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

గోరంట్ల: మండలంలోని గడ్డం తండా పంచాయతీ పరిధిలోని గడ్డం తండా, కొత్తపల్లి తండా, కల్లితండా, కొమ్మలతండాలో ఆదివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. పార్టీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, ఎంపీడీఓ రఘునాథగుప్తా శనివారం తెలిపారు.